జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :157 పేజీలు 8 వెల : 5 గురువారం 19 మార్చి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489







## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

### దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన సిఎం

### 12.75 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని వెల్లడి

అమరావతి:దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52

కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు

### త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు

### సిబ్బంది నియామకం పనులు పూర్తి

### రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ: త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని వివరించారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు విఎంఆర్‌డిఎ భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చార్ణు

రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని

వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగం గా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.



2లో..

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

### ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు

### కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది

### పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు



2లో..

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

### ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన గౌరవం

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి



### గత పాలకులు తీరుతో ప్రాజెక్టులో జాప్యం

### నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం

### నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత

అమరావతి:పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.



## రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

### తాజాగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా దేశంలో తలెత్తిన ఎల్‌పీజీ కొరతను అధిగమించేందుకు కేంద్రం మరో కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా మరో 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ అందించేందుకు అంగీకరించింది. అయితే ఎల్‌పీజీ భారాన్ని తగ్గించి పైప్డ్ నేచరల్ గ్యాస్ వాడకాన్ని పెంచే రాష్ట్రాలకు మాత్రమే ఈ అదనపు సరఫరా వర్తిస్తుందని తెలిపింది. ఆ ప్రకారం ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారేలా రాష్ట్రాలు ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం చేయాల్సి ఉంటుంది. దేశీయ వంటగ్యాస్ సరఫరాకు ఆటకం కలగకుండా చూడటం, వాణిజ్య అవసరాల కోసం గ్యాస్ కొరత తీర్చడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమని పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. సీజీడీ అప్లికేషన్ల అప్రూవల్, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే 1 శాతం అదనపు కేటాయింపులు

జరుపుతామని, డీమ్డ్ సీజీడీ పర్మిషన్లు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేస్తే 2 శాతం, రోడ్ల తవ్వకం, మరమ్మతు పథకం ప్రవేశపెడితే 3 శాతం, వార్షిక రెంటల్/లీజ్ తగ్గిస్తే 4 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని ఆమె చెప్పారు. ఎల్‌పీజీ అంశం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ పరిస్థితి మెరుగుపడిందని సుజాత శర్మ తెలిపారు. ఈనెల 17న 2,300కు పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. చాలా రాష్ట్రాలు ఇప్పటికే స్టేట్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాగా, ఎల్పీజీ సరఫరాలపై ఒత్తిడిని తగ్గించేందుకు హాస్పిటాలిటీ, రెస్టారెంట్లతో సహా పలు రంగాలకు కిరోసిన్, బొగ్గు సరఫరాలకు కేంద్రం ఇప్పటికే ఆదేశాలిచ్చింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం



హైదరాబాద్: రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు



న్యూఢిల్లీ:రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది.

## కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

**బస్ అండ్ ట్రక్ డ్రైవర్స్ సమస్యలపై చర్చ**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ పక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## పాన్‌తో ఆధార్ లింక్ మార్చి 31 వరకు గడువు

న్యూఢిల్లీ: కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కాపీని జత చేస్తే సరిపోతుంది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి అలా కుదరదు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి 31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమనే సంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది. అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుంది. ఎప్రిల్ ఒకటి తర్వాత పాత పాన్ దరఖాస్తు ఫారాలను కూడా అనుమతించేది ఉండదని కామన్ సర్వీస్ సెంటర్ పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి పాన్ దరఖాస్తు ఫారాలు కూడా మారతాయని, కొత్తవి అందుబాటులోకి వస్తాయని కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. అలాగే ఆన్‌లైన్‌లో కొత్త పాన్ కార్డు దరఖాస్తు కోసం బీబితితిబిబ ÷ఔజీని, ఖసనీబిIజీని వెబ్‌సైట్లను సందర్శించాలని పేర్కొంది.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

**డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా**

**మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం**

**పేదల ఇళ్లు కూల్చివేత దారుణం**

**బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత**

**అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్**

**ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్**



హైదరాబాద్: మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ÷వ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

శ్రీకాకుళం: రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొత్తగా ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా పక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.

## బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి**

**అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని**

హైదరాబాద్: జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

విశాఖపట్నం: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

# హర్మ్యూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

**5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం**

**అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్**

వాషజంగ్టన్:హోర్ముజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హోర్ముజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి ప్రతిగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూ సివేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది. అనేక దేశాలకు చెందిన చమురు నౌకలు అక్కడే నిలి చిపోవడంతో సముద్ర రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పరిణామాల మధ్య హోర్ముజ్ భద్రత కోసం సహకరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్ర దేశాలను కోరినా పెద్దగా స్పందన రాలేదు. నాటో దేశాలు కూడా సైనిక సహాయం విషయంలో వెనుకంజ వేశాయి. 'మేము ఎంతోసహాయం చేసినప్పటికీ మాకు మద్దతు రావడం లేదు' అంటూ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు.

# పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ ఐ

**ఉదయం న్యూస్ సి.బెళగల్ మార్చి 18**



సి.బెలగల్ మండలపోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పదో తరగతి (రూజ) పరీక్షా కేంద్రాలను సబ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల రాజు బుధవారం తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత తదితర అంశాలను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షల సమయంలో చీటింగ్, మొబైల్ ఫోన్ల వినియోగం వంటి నిబంధనల ఉల్లంఘనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో పోలీస్ శ్రీరాములు, విజయ్ కుమార్ మహిళా పోలీస్ సిబ్బందిమరియు మండలవిద్యాశాఖ అధికారీ ఆదం భాషపాల్గొన్నారు. పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలం కేంద్రంలోని ప్రభు నగర్ నందు ఉగాది పండుగ (తెలుగు సంవత్సరం) పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ ను ఈరోజు ఉదయం జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటును ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ ఎల్లటూరు సాంబశివరెడ్డి, పూజ శివ యాదవ్, రేకలకుంట శివ, రామాంజనేయులు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వర శివాలయానికి పట్టిన గ్రహణం.. మృత్యుఘోషకు నిలయంగా మారుతున్న పుణ్యక్షేత్రం!



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

ప్రొద్దుటూరు శివారులోని రామేశ్వరం ప్రాంతంలో ఉన్న 108 ఏళ్ల నాటి పురాతన శివాలయం నేడు అపచారాలకు నిలయంగా మారింది. నిత్యం అభిషేకాలు జరగాల్సిన చోట నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. భోళాశంకరుడికి పూజలు ఆగిపోవడంతో ఆ ప్రాంతంపై ప్రకృతి ఆగ్రహం ప్రబలుతోందా..? అన్న అనుమానాలు ఇప్పుడు స్థానికులను వణికిస్తున్నాయి.మృత్యు వృక్షంగా మారిన బిల్వవృక్షం..ఈ ఆలయ ప్రాంగణంలో అత్యంత పవిత్రమైన బిల్వవృక్షం ఉంది. సాధారణంగా శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ చెట్టు కింద ధ్యానం చేస్తే పుణ్యం వస్తుందని నమ్ముతారు. కానీ ఈ ఆలయంలో పూజలు ఆగిపోవడంతో ఆ పవిత్రత మృత్యువుగా మారుతోందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలంగా ఈ బిల్వవృక్షం పైకి ఎక్కిన వారు అకాల మరణం చెందడం ఆ ప్రాంతంలో సంచలనంగా మారింది. దైవకార్యానికి వినియోగించాల్సిన పవిత్ర వృక్షం, అపచారాల వల్ల ప్రాణాలు తీసే స్థితికి చేరుకోవడం గ్రామస్తులను బెంబేలెత్తిస్తోంది.వ్యక్తిగత పంతం.. ప్రాంతానికి శాపం..!ఈ ఆలయం ప్రస్తుతం ఒక అగ్ర కులానికి చెందిన వ్యక్తి ఆధీనంలో ఉంది. అయితే, సదరు వ్యక్తికి హిందూ సంప్రదాయాలపై నమ్మకం లేకపోవడం, మరో మార్గాన్ని ఎంచుకోవడంతో ఆలయానికి తాళాలు వేసి ఉంచారు. ఒక వ్యక్తి యొక్క నాస్తిక ధోరణి వల్ల వంద ఏళ్ల నాటి దైవత్వం బందీ కావడం ఇక్కడ విషాదకరం. దీనివల్ల ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శక్తిని కోల్పోయి, అరిష్టాలకు నిలయంగా మారుతోందని భక్తులు ఆవేదన చెందుతున్నారు.పెద్దల జోక్యం అవసరం ప్రళయం రాకముందే మేల్కొంటారా..?గ్రామ పెద్దలు, ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ప్రముఖ రెడ్డి నాయకులు మరియు పెద్దలు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.సదరు వ్యక్తిని మర్యాదపూర్వకంగా పిలిపించి మాట్లాడాలి.ఆలయ తాళాలను తక్షణమే ఒక సమర్థుడైన పూజారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలి.పునఃప్రారంభ పూజలు, సంప్రోక్షణ జరిపించి శివుడికి నిత్య కైంకర్యాలు జరిగేలా చూడాలి.ముంచుకొస్తున్న ముప్పు..!శాస్త్రాల ప్రకారం శివలింగం నిర్లక్ష్యం చేయబడితే ఆ ప్రాంతంలో అకాల మరణాలు, రోగాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయి. ప్రస్తుతం రామేశ్వరంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, ఆ మృత్యు దోషం ఇప్పటికే మొదలైందని భక్తులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే సరిదిద్దకపోతే ఈ ప్రాంతం మరింత అధ్వానంగా తయారయ్యే ప్రమాదం ఉంది. భక్తిని కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని పెద్దలందరిపై ఉంది. ఇప్పటికైనా అధికారులు, గ్రామ పెద్దలు స్పందించి ఆ పరమశివుడికి సంకెళ్లు విడిపిస్తారో లేదో వేచి చూడాలి.

# దేశ భద్రత కోసం ,అందరం ఒక్క నిమిషం ప్రార్థిద్దాం...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, ఒక సమూహం ప్రతిరోజూ ఒక నిర్దిష్ట సమయంలో తమ పనులన్నీ ఆపివేసి అందరి శాంతి మరియు భద్రత కోసం ప్రార్థించేవారు. దీని ప్రభావం ఎంతగా ఉందంటే, నగరం మొత్తం ఒక్క క్షణం స్తంభించిపోయినట్లు అనిపించేది --- ప్రార్థనకు ఉన్న శక్తి అది. దాని ఫలితంగా కొద్ది కాలంలోనే బాంబు దాడులు ఆగిపోయాయి!

ఇప్పుడు మరోసారి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఏకమవుతున్నారు. మన దేశాల భద్రత కోసం, మనల్ని వేధిస్తున్న సమస్యల అంతం కోసం మరియు మన నాయకుల నిర్ణయాలను దేవుడు నడిపించాలని ప్రతిరోజూ ఒక నిమిషం ప్రార్థించడానికి ఒక సమూహం అంగీకరించింది.

మనం ఈ క్రింది సమయాల్లో ఏకం అవుదాం:భారతదేశం -- రాత్రి 9:00 గంటలకు సింగపూర్ / థాయ్‌లాండ్ / కొరియా -- రాత్రి 9:00 గంటలకు హాంకాంగ్ / తైవాన్ -- రాత్రి 10:00 గంటలక ఫిలిప్పీన్స్ -- రాత్రి 11:00 గంటలకు అమెరికా -- మధ్యాహ్నం 1:00 గంటలకు కెనడా -- మధ్యాహ్నం 12:00 గంటలకు (ఇతర దేశాల సమయాలు పైన పేర్కొన్న విధంగా ఉన్నాయి)

దయచేసి ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వండి. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో ఒక నిమిషం పాటు ప్రపంచ శాంతి కోసం, యుద్ధాల ముగింపు కోసం మరియు ప్రజలందరికీ ప్రశాంతత, భద్రత లభించాలని మనం ప్రార్థిద్దాం.ప్రార్థనకు ఉన్న అపారమైన శక్తి మనకు నిజంగా తెలిస్తే, మనం ఆశ్చర్యపోతాం.మీకు వీలైతే, ఈ సందేశాన్ని మీ పరిచయస్తులకు పంపండి, తద్వారా మనందరి ప్రార్థనలతో ఒక అద్భుతాన్ని సాధించవచ్చు. మీ ఫోన్‌లో మీ దేశానికి సూచించిన సమయంలో అలారం పెట్టుకుని, ఒక నిమిషం పాటు శాంతి కోసం ప్రార్థించండి.ఎంతోమంది కలిసి ఒకే సమయంలో ప్రార్థించడం వల్ల కలిగే శక్తి అమోఘం!నేను ప్రతిరోజూ రాత్రి 9:00 గంటలకు (భారత కాలమానం ప్రకారం) »»Prayer for Peaceµ' పేరుతో అలారం సెట్ చేశాను.

# ఇచ్చిన హామీలే కాదు, ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తుంది కూటమి ప్రభుత్వం

**డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా,బద్వేల్ నియోజకవర్గం,బద్వేల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకం బద్వేల్ లో అట్టహాసంగా ప్రారంభించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉగాది కానుకగా, రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని నేడు మంగళగిరిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది కూటమి ప్రభుత్వం. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ధి చేకూరుతుందిదివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది చేకురనుంది. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారని తెలియజేశారు.దివ్యాంగులతో పాటు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ,బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బస్సులో జిల్లా సరిహద్దు ప్రాంతం పిపి కుంట వరకు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్ర మోహన్ గారు,బద్వేలు డిపో మేనేజర్ కన్యాకుమారి గారు,యూనియన్ చైర్మన్ ఓబులేసుతెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,బాదిరెడ్డి వీరారెడ్డి,బద్వేలు మున్సిపాలిటీ పట్టణం మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, అట్లూరు మండల ఇంచార్జి ఎంపీపీ పోతిరెడ్డి రెడ్డియ్య, పోరుమామిళ్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్ , బీజేపీ బద్వేలు టౌన్ అధ్యక్షుడు వేంకట సుబ్బయ్య,టీడీపీ పార్టీ ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,

ప్రహ్లాద రెడ్డి,బాలిరెడ్డి,కల్లూరి దుగ్గి రెడ్డి,పాలకొండు రాజశేఖర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష,సుబ్బా రాయుడు యాదవ్,సాంబశివ రెడ్డి ,మాచుపల్లి కృష్ణారెడ్డి,గోపిరెడ్డి,బోవిళ్ళ నరసింహా రెడ్డి, పఠాన్ మౌలాలి,రామకృష్ణ రెడ్డి కమలకూరు,

బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి,కొంకుల వెంకట రమణ,

వెంకట సుబ్బయ్య,రసూల్ అధికారులు ,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిద్దిపేట రోడ్లకు మోక్షం ఉందా మంత్రి గారు: అసెంబ్లీలో మాట్లాడిన హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఎన్ని ఉత్తరాలు పంపిన రోడ్ల ఊసు లేదు స్పందన లేదు.

రెండేళ్లు గా సిద్దిపేట లో ఇంచార్జ్ అధికారులతో ఆర్ అండ్ బి శాఖ..గత ప్రభుత్వం లో సిద్దిపేట నుండి ఇల్లంత కుంట పోయే ఫోర్ లైన్ రోడ్డు 70% పనులు పూర్తి అయింది మీరు వచ్చాక తట్టేడు మట్టి ఎత్తలేదు, గుంతల మాయంగా చిన్నకోడూరు ఇల్లంతకుంట రోడ్డు.

సిద్దిపేట రింగ్ రోడ్డు పనులు 80%పనులు పూర్తి అయి 20% పనులు ఆగిపోయాయి.

ముంద్రాయి-అంక్షాపూర్ చివరి దశలో ఉంది..రెండేళ్ల మి ప్రభుత్వం లో పనులు కాక రోడ్డు ఆగిపోయింది

సిద్దిపేట అడిపోయిన రోడ్ల పనులు, ఆర్ అండ్ బి అధికారుల నియామకం పై అసెంబ్లీ లో మాట్లాడిన మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు.

సిద్దిపేట జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ లో డిప్యూటీ ఈఈ , ఈఈ, ఏ ఈ పోస్ట్ లు రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉందని, పది ఉత్తరాలు రాసిన మంత్రి నుండి స్పందన లేదని, అదేవిదంగా సిద్దిపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో రోడ్లు మంజూరు అయి అర్ధాంతరంగా ఆగిపోయాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం రోజున అసెంబ్లీ లో హరీష్ రావు మాట్లాడారు. రెండు ఏళ్లుగా సిద్దిపేట ఆర్ అండ్ బి శాఖ లో ఇంచార్జ్ అధికారులతో నడిస్తున్నారని, సిద్దిపేట కు ఈఈ, డి ఈ,ఎ ఈ లు ఖాళీగా ఉన్నాయని, పలు మార్లు మంత్రి ఉత్తరం వ్రాసానని ఎలాంటి స్పందన లేదన్నారు. దయచేసి వెంటనే ఖాళీ గా ఉన్న పోస్ట్ లను నియామకం చెపట్టాలని కోరారు.అదేవిదంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిద్దిపేట జిల్లాకు ఒక్క రోడ్డు కూడా మంజూరు చేయలేదని,కొత్తది ఇవ్వక పొగ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన రోడ్లు అర్ధాంతరంగా ఆగిపోయి మోచేతి లోతు గుంతలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.

సిద్దిపేట రోడ్లకు మోక్షం ఉందా మంత్రి గారు..సిద్దిపేట రింగ్ రోడ్డు పనులు 80% శాతం పూర్తి అయ్యాయని మిగతా 20% గుంతల మయం అయి రాత్రి పూట ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని రింగ్ రోడ్ పనులు పూర్తి చేయాలి అని ఆర్ అండ్ బి మంత్రి విజ్ఞప్తి చేసారు.

సిద్దిపేట నుండి చిన్నకోడూరు మండల కేంద్రం మీదుగా ఇల్లంతకుంట వరకు ఫోర్ లైన్ రోడ్డు గత ప్రభుత్వం లో మంజూరు అయిన రోడ్డు 70% పూర్తి అయింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజు ఆగిపోయింది ఇప్పటికీ అదే పరిస్థితిలో ఉంది రెండేళ్ల మూడు నెలల నుండి కనీసం తట్టెడు మట్టి పోయకపోవడం వల్ల ప్రజలు దుమ్ము,ధూళి, ప్రమాదా లతో ఇబ్బంది పడుతున్నారన్నారు. సిద్దిపేట చిన్నకోడూరు రోడ్డు నీ పూర్తి చేయాలని కోరారు.నంగునూర్ మండలం లో సిఆర్ఎఫ్ నిధులతో మంజురు అయిన ముంద్రాయి-ఆంక్షాపూర్ రోడ్డు మంజూరు అయింది.70% పనులు పూర్తి అయింది.బిటి ఫైనల్ లేయర్ పనులు రెండు సంవత్సరాలనుండి ఆగిపోయాయి దయచేసి దాన్ని పూర్తి చేయాలి అని కోరారు.



# స్వీపర్లకు వృక్షాలు పంపిణీ చేసిన ఎంపీపీ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం మండలంలోని గ్రామపంచాయతీలకుపంచాయతీ లోని స్వీపర్లకు ఆటోరిక్షాను అలాగే చెత్తను సేకరించుటకు ప్లాస్టిక్ బకెట్లను బుధవారం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి,జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, గొడ్లవీడు సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి,సాంబశివారెడ్డి, మండల ఎంపీడీవో వై.రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి చెత్త సేకరించు రిక్షాలను అందించారు.అలాగే స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ స్వచ్ఛ రథము మండలంలోని గ్రామాలలో తిరిగి, పనికి రాని ఇనుము,ప్లాస్టిక్,పాత పుస్తకాలు తదితర వస్తువులను సేకరించి రథంలో ఉన్న మనకు కావలసిన వస్తువులను తీసుకొనవచ్చని ఎంపీడీవో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్,పూజ శివయ్య,పెరుగు నాగేంద్ర,రామాంజనేయులు, చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి.... కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కసిం వలి



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పరిధిలో వివిధ గ్రామాలలో వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసిం వలి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్డబ్ల్యూఎస్ డి ఈ) ఎం. విద్యాసాగర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఎండాకాలం దృష్టి పెంచుకుని చాలా గ్రామాల్లో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మిగనూరు మండలం గోనెగండ్ల నందవరం మండలాల్లో చాలా గ్రామాల్లో ఇబ్బందులకు గురవుతున్నారని ,తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపి , ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటినందించాలని కోరారు. చాలా గ్రామాల్లో ప్రత్యేక తాగునీటి ని కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు . గ్రామాలకు తాగునీటి కోసం అధిక నిధులు కూడా విడుదలచేయాలని కోరారు .వేసవిలో ముందు ముందు తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను అందజేశారు.

# ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోండి..... ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రేపు 19వ తేదీ గురువారం ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యావత్ భగవత భక్తులందరికీ తెలియజేయడమేమనగా ముందుగా అందరికీ శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ ఉగాది పండుగ నుంచిభక్తులందరూ ప్రజలందరూ దేశమంత కూడా పాడిపంటలు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ19/3/2026 గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

పంచాంగ శ్రవణ కార్యక్రమము కలదు కావున యావత్ భక్తులందరూ కూడా పంచాంగ శ్రవణంలో పాల్గొని శ్రీ వాసా పుర వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని తెలియజేస్తూ పంచాంగ పంచాంగ శ్రవణం కు వచ్చినటువంటి భక్తులకు అల్పాహార ప్రసాదము ఏర్పాటు చేయడమైనది.

# స్టాంప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల సుబ్రహ్మణ్యం ఎన్నిక హర్షణీయం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




శిరివెళ్ల సబ్ రిజిస్ట్రార్‌కు హృదయపూర్వక అభినందనలనూతన కార్యవర్గానికి శుభాకాంక్షలుతెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్పరాష్ట్ర రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగశిరివెళ్ల సబ్ రిజిస్ట్రార్ గండూరి బాల సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంఎన్నికవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బాల సుబ్రహ్మణ్యం తన హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... బాల సుబ్రహ్మణ్యం తన విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తారని , ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుందని , ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.అదే విధంగా , ఈ ఎన్నికల్లో ఫోర్త్ జోన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ ఎం. ఆది నారాయణ , ట్రెజరర్ గా ఎన్నికైన ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ ఫైరోజ్ కూడా యామ గురప్ప ప్రత్యేక అభినందనలు తెలిపారు.నూతన కార్యవర్గం ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు.

# పదవ తరగతి పరీక్షల

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలంలో ఈరోజు జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) సెంటర్ నందు 260 మంది 253 మంది పదవ తరగతి పరీక్షలు హాజరయ్యారు, 7 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా పరిషత్ ఓరియంటల్ పాఠశాల (బాలికలు) సెంటర్ నందు 221 మందికి గాని 217 మంది పరీక్షకు హాజరయ్యారు, 4 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెంటర్ నందు 225 మందికి గాను 219 మంది హాజరయ్యారు, 6 గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తం మీద మండలం నందు 706 మంది విద్యార్థులకు 689 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు, 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండలంలోని అన్ని సెంటర్ లలో పదవ తరగతి హిందీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. MEO1 శేషశాయనా రెడ్డి MEO2 న్యామతుల్ల.

## పేదలు ఎప్పటికీ అలాగే ఉండాలా: భట్టి విక్రమార్క

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ లో పేదలు ఎప్పటికీ అలాగే ఉండాలా భట్టి విక్రమార్క.
మూసీ ప్రాజెక్టుపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మూసి పరివాహక ప్రజలు అపరిశుభ్ర వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. వారి జీవన స్థితిగతులను మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ అభివృద్ధికి అడ్డుపడుతూ పేదలు పేదలుగానే ఉండాలని ప్రతిపక్ష కోరుకుంటుందా భట్టి అని ప్రశ్నించారు. ప్రచార ఆర్భాటాలు చేయకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మూసీ రక్షణలో భాగంగా మొదట గాంధీ సరోవర్ నిర్వహిస్తున్నామని, నిర్మాణాత్మక సలహాలు ఉంటే ఇవ్వాలని సూచించారు.

## హైదరాబాద్‌లో ఫ్రెష్ చికెన్ షాపుపై సంయుక్త దాడులు?



హైదరాబాద్ లోని పార్సిగుట్ట ప్రాంతంలో ఏ వన్ ప్లస్ చికెన్ షాప్ పై టాస్క్‌ఫోర్స్, జిహెచ్ఎంసి అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.
ఈ దాడుల్లో పలు రోజులుగా నిల్వ ఉంచిన చికెన్‌ను కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సుమారు 800 కిలోల చికెన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
జనవరి నుంచే లైసెన్స్ గడువు ముగిసినా షాప్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## మా పోరాటంతోనే రేవంత్ సర్కార్ దిగివచ్చింది: కవిత

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కవిత మాట్లాడుతూ మా పోరాటంతోనే రేవంత్ సర్కార్ దిగివచ్చింది. కవిత
ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ఘటనపై రేవంత్ సర్కార్ స్పందించి కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తాజాగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చింది. ఇండ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది. అందరికీ న్యాయం జరిగేందుకు నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు కవిత స్పష్టం చేశారు.

## మార్చి 24న పేద ప్రజల ఇళ్ల స్థలాల కై ధర్నాలు జయప్రదం చేయండి

**రాష్ట్ర సమితి ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**

నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చి 18 :



నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మార్చి 24వ తేదీన పేద ప్రజల ఇళ్ల స్థలాలపై ధర్నాలు చేయాలనీ పిలుపునిస్తూ, రాష్ట్ర సమితి ముద్రించిన వాల్ పోస్టర్లను సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, మార్చి 24వ తేదీన స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద పేద ప్రజలకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల 2 సెంట్లు ఎన్డీఏ ప్రభుత్వం వాగ్దానం చేశారు అని అన్నారు. గతంలో సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా అనేక అర్జీలు సమర్పించి ఉన్నాము అని రాంబాబు అన్నారు. తక్షణమే అర్జీని పరిశీలించి ఇళ్ల స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని, అదేవిధంగా టిట్టుకో ఇళ్ళని లబ్ధిదారులకి అందించాలని, అద్దె కొంటున్న అద్దెదారులకి రెంట్ పే చేయాలని సిపిఐ గా డిమాండ్ చేస్తూ 24వ తేదీన సిపిఐ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహిస్తామని జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు తో పాటు సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వెంకట్, పట్టణ కార్యదర్శి చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు కోయా శ్రీనివాసరావు, జమ్మలమూడి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల మార్చి 18:- ఉదయం న్యూస్ ప్రతినిధి





దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఫరూక్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు . ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని . ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు . ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి గారి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేని మార్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య స్థానిక క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జులు, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై బడ్జెట్ ప్రభావం...

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడవ బడ్జెట్ ప్రవేశపెడుతున్నది. గత రెండు బడ్జెట్లను పరిశీలించి చూస్తే వైద్య ఆరోగ్యరంగానికి కేటాయింపులు సరిపడా ఉండటం లేదు. పెరుగుతున్న జనాభా, ఆరోగ్య, మౌలిక సదుపాయాలు వ్యాధుల నివారణ, సెకండరీ గ్రేడ్, టీచింగ్ హాస్పిటల్స్‌లో వైద్య సదుపాయాలు, సిబ్బంది భర్తీ తదితరాలు మెరుగు పరుచుకోవడం చాలా అవసరం. 2026-27 బడ్జెట్‌లో నిధులు పదిశాతం కేటాయించాలి. అలాగే వైద్య, ఆరోగ్య రంగంలో ఉద్యోగుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్ సుమారు లక్షన్నర మంది ఈ శాఖలో పనిచేస్తున్నారు అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వీరంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో క్రమంగా సర్కార్ పట్ల అసంతృప్తి పెరుగుతున్నది..
ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలపై కేంద్రీకరణ తగ్గింది. ప్రతి 20వేల జనాభాకు ఒక పిహెచ్‌సి ఉండాలి. ఈ లెక్కన 8.14కోట్ల గ్రామీణ జనాభాకు 1070 పీహెచ్‌సిలుండాలి. కానీ, 638 మాత్రమే ఉన్నాయి. 400 పిహెచ్‌సిలు కొత్తగా ఏర్పాటు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో 1.39 కోట్ల జనాభాకు 276 యూపీహెచ్‌సిలు ఉండాలి. కానీ, 240 మాత్రమే ఉన్నాయి. ఏరియా, జిల్లా ఆస్పత్రిలో సరిపడా లేవు. అన్నింటిని అప్‌గ్రేడ్ చేసి వదిలేశారు. 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు పెట్టటం మంచిదే కానీ మౌలిక సదుపాయాలు సిబ్బంది కొరత తీర్చాలి. కేంద్ర రాష్ట్ర స్కీములు ఉన్నాయి. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన టార్గెట్ పూర్తి కావాలంటే బడ్జెట్‌లో పదిశాతం కేటాయించాలి.. గత రెండు బడ్జెట్‌లో సగటున నాలుగు శాతం మాత్రమే కేటాయించడం చూస్తే వైద్యరంగం ప్రభుత్వ ప్రాధాన్యతలో లేదని అర్థం అవుతున్నది.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో భాగమే వైద్య ఆరోగ్య ఉద్యోగులు. 2023 జూలై నుండి పిఆర్‌సి అమలు కావలసి ఉంది. దాదాపు మూడేళ్లు దగ్గరికి వస్తున్నా అతీగతి లేదు. ఉద్యోగులకు మొత్తం పదకొండు వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. పెన్షనర్స్ బకాయిలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో రావటం లేదు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో 25 వేల మంది రిటైర్‌మెంట్ కానున్నారు. మరో 5వేల కోట్లు కావాల్సి ఉంది. హెల్త్ కార్డుల ఉద్యోగ వాటా ధనం లేకుండా ప్రభుత్వమే భరించి ఉచిత వైద్యమందించాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్థానంలో పాత పెన్షన్ స్కీమ్‌ను రాష్ట్రంలో ప్రవేశపెట్టాలి. అలాగే జీవో 317 బాధితులు వైద్య ఆరోగ్య రంగంలో చాలామంది ఉన్నారు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీలు చేయాలి. వీటన్నింటిపై కమిటీలు వేసి కాలయాపన చేయటం వల్ల ఉపయోగం లేదు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ఒక మాట చెప్పాలంటే వీరంతా వెట్టిచాకిరి చేస్తున్నారు.
నేషనల్ హెల్త్ మిషన్‌లో సుమారు 17వేల మంది పనిచేస్తుండగా, అనేక రాష్ట్రాల్లో వీరిని పర్మినెంట్ చేశారు. తెలంగాణలో మాత్రం పరిశీలనకు కూడా తీసుకోవడం లేదు. జీవో 510 ప్రకారం అందరికీ వేతనాలు పెంచాలి. కానీ, నాలుగు వేల మందికి వేతనాలు పెంచకుండా అన్యాయం చేశారు. ఆరోగ్య రంగంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర కీలకం. వీరి కృషి వల్ల ప్రభుత్వాస్పత్రుల్లో డెలివరీలు పెరిగాయి. శిశు మరణాలు తగ్గాయి. అనేక స్కీములు సమర్థవంతంగా అమలవుతున్నాయి. వీటన్నింటిలో పాత్ర కాంట్రాక్ట్ ఏఎన్ఎంలది రాష్ట్రంలో సుమారు 7వేల మంది ఉన్నారు. పర్మనెంట్ వాళ్లని కలిపిన పదివేలమంది ఉంటారు. సిబ్బంది కొరత ఉంది. పనిభారం పెరి గింది. 2023లో 1930 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. హైకోర్టులో వెయిటేజ్ మార్కుల మీద కేసు నడిచింది. 20 మార్కులు ఇవ్వాలని ఫైనల్ తీర్పు వచ్చింది. నేటికీ భర్తీ చేయలేదు. 'సమాన పనికి సమాన వేతనం' ఆరోగ్య వైద్య ఆరోగ్య శాఖలో అమలు కావడం లేదు,
ఏఎన్ఎంలకు 2021లో పెరిగిన వేతనాల బకాయిలు రూ.33 కోట్లు ఇస్తామని రాతపూర్వక హామీ ఇచ్చి విస్మరించారు. వీరందరికీ వందశాతం గ్రాస్‌శాలరీ ఇవ్వాలి. టిఎ, డిఎ, హెచ్ఆర్ఎలు వర్తింపచేయాలి. మెడికల్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా పారామెడికల్ పోస్టులు భర్తీ కోసం 2024 నుండి మూడు నోటిఫికేషన్‌లు ఇచ్చారు. అందులో 1284 ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టులు భర్తీ చేశారు. 2322 నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులు భర్తీ చివరి దశలో ఉంది. కాలయాపన చేయకుండా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలి. కోర్టు వివాదం వల్ల ఫార్మాసిస్టు గ్రేడ్ 2 పోస్టులు 732 పెండింగ్‌లో ఉన్నాయి, ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ వెంటనే ఇవ్వాలి. వైద్యఆరోగ్యశాఖలో మొత్తం 20 వేల పోస్టులు భర్తీ చేయాలి. 104 వాహనాల్లో పనిచేసిన 1094 సిబ్బందిని ప్రభుత్వం డిస్ప్లమెంట్ చేసింది. 2021లోనే గత ప్రభుత్వం రద్దు చేసింది. వీరికి 2025 ఏప్రిల్ నుండి 11 నెలలుగా వీరికి ప్రభుత్వ వేతనాలు చెల్లించడం లేదు 108 అంబులెన్స్ సిబ్బంది పట్ల ప్రయివేటు యాజమాన్యం వేధింపులకు గురిచేస్తున్నది. పైలెట్ ఈఎంటిలకు తక్కువ వేతనాలు ఉన్నాయి.
కాల్ వస్తే 30 సెకండ్లలో బండి కదలాలనే నిబంధన పెట్టి ఆందోళనకు గురిచేస్తున్నారు. 95శాతం ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఈ పథకాన్ని ప్రయివేటు వారికి అప్పగించరాదు. 102 జనని శిశు రక్షణ వాహనాలలో పనిచేస్తున్న సిబ్బంది 12 గంటలు పనిచేసిన వేతనం మాత్రం రూ.13 వేలు మాత్రమే ఉంది వీరందరికీ జీతభత్యాలు పెంచాలి. టీవీ కంట్రోల్ సొసైటీలో 700 మంది సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలి. వైద్య విధాన పరిషత్ వైద్య విద్య ఆస్పత్రుల్లో సుమారు 15వేల మంది ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్నారు. వీరికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 ఇవ్వాలి. 2021 నుండి ప్రభుత్వమే అమలు చేయడం లేదు. పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్స్, సెక్యూరిటీ గార్డులను రూ.11వేలు మాత్రమే ఇచ్చి అన్యాయం చేస్తున్నారు. పిఎఫ్, ఈఎస్ఐలు రెండు నెలలు కార్మికుడి జీతంలోనే కట్ చేస్తున్నారు. వీళ్ల వేతనాలు రూ. 26 వేలకు పెంచాలి..
ఇటీవల ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లోని ఆరోగ్య మిత్రులకు వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 నుంచి రూ.19,500కు పెరిగాయి. వీరిని ఆరోగ్య ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.



# రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచారంలో టీడీపీ నాయకులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి**

కౌతాళం ఉదయం న్యూస్ ::



రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి చేస్తుందని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి
సింగిల్ విండో చైర్మన్ వెంకటపతిరాజు,బోయ మారెప్ప టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్,అడివప్ప గౌడ్,పట్టాభి,మరియు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు,రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.
మండల కేంద్రం నందు పీఎం సీఎం కిసాన్ విడత అన్నదాత సుఖీభవ పథకం ఇంటింటా ప్రచారంలో భాగంగా టీడీపీ నాయకులు పాల్గొని లబ్ధి దారులకు సంక్షేమ అభివృద్ధి ఫలాల, పెట్టుబడి సహాయం కింద ఏడాదికి 20 వేలు కేంద్రం నుండి 6 వేలు,రాష్ట్ర ప్రభుత్వం నుండి 14 వేలు మూడు విడతలో రైతన్నలకు అందించిందని వివరిస్తూ,సమస్యలను పరిష్కరించే విధంగా పాలన అందిస్తామని,ప్రతి హామీని ప్రజలకు చేరవేస్తూ,ప్రజలను చైతన్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని,ప్రకృతి వ్యవసాయ సేద్యం వైపు ప్రతి రైతు కొనసాగి భూసార పరిరక్షణకు కాపాడి,అధిక దిగుబడి వచ్చే విధంగా లాభసాటి వ్యవసాయం చెయ్యాలని ప్రజలను కోరుతూ,అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నదుల అనుసంధానం ద్వారా ప్రతి రైతు కు ఎకరాకు తాగు సాగు నీరు అందించే విధంగా మన ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని దీనికి ప్రజల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సౌద్రిబసవరాజు,రామలింగ,కురువ వీరేష్, గుండప్ప,జనసేన రామాంజినేయులు, బిజెపి చిన్న,రమేష్,పట్టణ అధ్యక్షులు డా"రాజానందు, ముకన్న,గిరి,నరసన్న,ఈరణ్ణ,సన్నప్ప,మహాదేవ,లక్కే గోవిందు,మాధవరెడ్డి, బసవరాజు,పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

**ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సంతృప్తి స్థాయిని పెంచాలి.జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్**

ఉదయం న్యూస్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు ), మర్చి : 18



జిల్లాలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే వినతులపై అధికారులు అత్యంత వేగంగా స్పందించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ రెండు జిల్లాల అధికారులకు ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారపి.జి.ఆర్.ఎస్ (ౖా+=ా) పరిష్కారంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకూడదని, గడువులోగా వాటిని పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు గడువు లోపు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. అలా అందించినప్పుడు
ఐ.వి.ఆర్.ఎస్ (×ు=ా) కాల్స్‌పై అవగాహన ప్రభుత్వ సేవలు మరియు పథకాలపై ప్రజలకు మంచి అభిప్రాయాం ఉంటుందని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు నిర్ణిత గడువులోపు సమస్యను పరిష్కరించకపోతే, ప్రజల నుండి నెగిటివ్ ఫీడ్బ్యాక్ మాత్రమే వస్తుందని తెలిపారు.
ప్రజాభిప్రాయంను సేకరించేందుకు వచ్చే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ప్రాధాన్యతను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలి. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.
క్షేత్రస్థాయి పర్యవేక్షణ అల్లూరి మరియు పోలవరం జిల్లాల పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారులు,సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గ్రామాల్లో స్థాయిలో జరుగుతున్న రోడ్లు,మంచినీటి సదుపాయం,గృహ నిర్మాణ పనులు నిస్వార్థంతో గడువులోపు పనిచేసినప్పుడు ప్రజలలో సంతృప్తి కలుగుతుందని తెలిపారు గ్రామాల్లో ఇంటింటికి సేకరించే తడి పొడి చెత్తలా సేకరణ, శానిటేషన్ పనులపై పంచాయతీ అధికారుల పర్యవేక్షణతో పాటు, క్లాక్ మిత్రుల పనితీరుపై పర్యవేక్షణ తప్పనిసరి అని పిఓపిఆర్డి, పంచాయతీ సెక్రెటరీ సూచించారు.
వసతి గృహాలలో కల్పిస్తున్న వసతులపై మంచినీరు శానిటేషన్ పనులపై అధికారుల పర్యవేక్షణతో పాటు, తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు సూచించారు. హాస్టల్స్ లో ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం భోజన సదుపాయాలు వంటి కార్యక్రమాలు పై పూర్తిగా విద్య విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు.
జిల్లాలో చేసే పనులపై పూర్తి స్థాయిలో జరిగినప్పుడు ప్రజలకు సౌకర్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై సంతృప్తి వ్యక్తం అవుతుందని తెలుపారు. ఎక్కడినుండి అయితే తక్కువ సంతృప్తికరం వ్యక్తమవుతుందో అలాంటివి ముందుగానే అధికారుల నుండి డేటా తీసుకొని ఫోను ద్వారా వివరాలు సేకరించి ఎందువల్ల జరుగుతుందన్నది తెలుసుకోవాలన్నారు. ఆర్టీసీ డిపోలలో నిర్వహించే శానిటేషన్, మంచినీటి ఏర్పాట్లు, మరుగుదొడ్ల వినియోగం పై బస్సుల సౌకర్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేయగలిగినప్పుడు ప్రజల నుండి వచ్చే సంతృకమైన స్థాయి పెరుగుతుందన్నారు.
గృహ నిర్మాణ పనులకు మరియు ప్రాజెక్టు నిర్మాణ పనులకు తగినంత ఇసుక రీచ్ లలో నిల్వ ఉంచుకొని అవసరమైనంత మేరకు ఇసుకను అందుబాటులో ఉండే విధంగా చూడాలని అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జువాలజీ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు స్త్రీలకు నిర్వహిస్తున్న స్వయం ఉపాధి కల్పన , సెల్ఫ్ డిఫెన్స్, గాంజా నిర్మూలన, స్త్రీలపై జరుగుతున్న అగత్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన ద్వారా ప్రభుత్వ సంతృప్తిని పెంచాలన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రైతన్న మీకోసం కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




ఈ రోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు గారు, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు, మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిఒచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతును స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నీటి భద్రతా, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ధరతో పంట కొనుగోలు వంటి అయిదు ప్రధాన అంశాలలో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుంది. రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకుని వాటిని ఆచరించి తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే అవకాశం కల్పించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల సలహాలు,
సూచనలు పాటిస్తూ డ్రోన్ టెక్నాలజీ, ఎ. పి. ఎ. ఐ. ఎం.ఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా రైతులకు ఆధునిక పంట సాగు పద్ధతులు, కొనుగోలు సమాచారం, మార్కెట్ ధరలు వంటి అంశాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని ఫలితంగా రైతు కేవలం ఉత్పత్తిదారుడిగా కాకుండా విలువను సృష్టించే భాగస్వామిగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ లు మంజుల, రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ తాగునీటి సరఫరా పై ప్రత్యేక సమీక్ష సమావేశం.

**మున్సిపల్ అధికారులపై ఆగ్రహంనిబద్ధతతో పనిచేయాలనుకుంటే ఉండాలని లేదంటే సెలవు పెట్టి వెళ్ళాలని సూచన.హాజరైన..**

**ఉదయం న్యూస్ వనపర్తి.**



విద్యుత్ శాఖ అధికారులు మిషన్ భగీరథ పథకం అధికారులు.పాత పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవ.చిన్న చిన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలి.మీూా మేఘారెడ్డి. వేసవిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని తాగునీటి సరఫరాపై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాగునీటికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ల నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు.పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు ఆయన గుర్తించారు.రామన్పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పుడు సమస్యలనప్పుడే పరిష్కరించాలని సూచించారు.విద్యుత్ పరమైన.సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజు తిరుపతయ్యకి.మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని.మిషన్ భగీరథ జుజు కి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు.మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు అసలు నియమించిన 74 మంది ఉద్యోగస్తులు ఇతరత్రా పనులు చేస్తున్నారని వారిని వెంటనే మాన్పించి కేవలం తాగునీటి సరఫరా పనిని అప్పగించారని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు
వాటర్ లైన్మెన్ లతో మాట్లాడి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. పట్టణంలోని కాలనీలలో గల నల్లాలకు ఆఫ్ ఆన్ నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృధా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్య దృష్టికి తీసుకొచ్చారు.దాదాపు 200 బోర్లు ఉన్నాయని అందులో కొన్నిట్లలో మోటర్లు లేక నిరుపయోగ ఉన్నాయని ప్రతి బోర్డు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు .బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించ..మున్సిపాలిటీలో కావలసినంత మాన్ పవర్ పెంచుకోవాలని ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు.అధికారులు ప్రతిరోజు జరిగే రోజువారి వివరాలను మున్సిపల్ చైర్మన్ కి ప్రతిరోజు వివరించాలన.అదేవిధంగా ప్రత్యేక సమయం కేటాయించుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారం సూచించారు.పని చేయాలనుకుంటే పాత పద్ధతులు మానుకోవాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది మాత్రం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో తాగునీటి సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించార.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు

**ఉదయం న్యూస్:- గోనెగండ్ల**



- ఎమ్మిగనూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 40% కంటే ఎక్కువ వికలాంగత కలిగిన ్రాజెణ పాస్ హోల్డర్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చున్నారు.గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా నడిచే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ సేవల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలు మరియు మద్దతు, పెన్షన్ల పెంపు వంటి పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎణూ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ గారు, ఎమ్మిగనూరు దివ్యాంగులు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, శారీరకంగా దివ్యాంగులు పాల్గొన్నారు.

# మట్టి పాత్రలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



శాసన సభ ఆవరణ లో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఉగాది పండుగ సందర్భంగా మట్టి పాత్రలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని మట్టి పాత్రలు వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి-కుల వృత్తులను ప్రోత్సహించండి. నినాదంతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఉగాది మట్టి పాత్రలను మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. అందులో ఉగాది పండగ కి ఉపయోగపడే మట్టి కుండా, గ్లాస్ లు,జగ్గు,బౌల్, షడ్రుచులు ఉండే మామిడి కాయలు,వేప పువ్వు, బెల్లం, చింతపండు,కారం వస్తువులు ఉగాది కిట్ లో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని కాపాడడానికి, పర్యావరణాన్ని రక్షించడానికి మట్టి పాత్రలు ఉపయోగించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మన సంస్కృతి సంప్రదాయాలకు పండగలతో మట్టి పాత్రలు అనువైనవనని మంత్రి పొన్నం ప్రభాకర్ మట్టి పాత్రలు వినియోగాన్ని పెంచి కుల వృత్తులను కాపాడడానికి అందజేశారని వారు పేర్కొన్నారు. మట్టి పాత్రలు వాడకం తరతరాల సంప్రదాయం..దీని వల్ల ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని ఉగాది సందర్భంగా మట్టి పాత్రలు వాడండి,కుల వృత్తులను కాపాడండి. ఆరోగ్యాన్ని రక్షించుకోండి అనే నినాదంతో పండగ జరుపుకోవాలని సూచించారు.

# గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు ఇబ్బందులు.

**హోళగుంద, ఉదయం న్యూస్:**



మండల కేంద్రానికి ప్రతి బుధవారం భారత్ గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ,ఆదివారం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు లబ్ధిదారులకు ఆదోని నుంచి హోళగుందకు వచ్చి వినియోగదారులు అందించేవారు.అయితే ఆదివారం ఇండియన్ గ్యాస్,మంగళవారం భారత్ గ్యాస్ సిలిండర్ కోసం దాదాపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సిలిండర్ లను వరుసలో గ్యాస్ సిలిండర్ కోసం పడిగాపులు కాసిన ఏజెన్సీవారు మాత్రం హోళగుందకు రాకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ముఖ్యంగా ఉగాది పండుగకు లబ్ధిదారులకు అవసరమైన సిలిండర్ అందకపోవడంతో సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని....ప్రజల ఇబ్బందులు కనబడవా...అన్ని మండిపడ్డారు.మరియు సిలిండర్ రాకపోవడంతో దాదాపు 200 మంది వినియోగదారులు ఖాళీ సిలిండర్లతో ఇళ్లకు వెనుదిరిగారు.కావున తహసీల్దార్ సమస్య పై దృష్టి సారించి సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని చంద్రప్ప,చినిగి సాబ్,గాదిలింగ తదితరులు కోరారు.

## బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బత్తుల ఆర్టీవో చంద్రమోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు మంగళవారం మున్సిపాలిటీ పాలవర్గం కాలం తీరిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది అందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీకి ఆర్డిఓ చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరించారు ఆయనకు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ?ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద 'స్టాటిక్ ఫోర్స్'తో పటిష్ట భద్రతఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా వాతావరణం.రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, కరీంనగర్ లో పలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఒక నిరంతర నిఘా ఉంచేందుకు 'స్టాటిక్ ఫోర్స్'ను కేటాయించామని, పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.
?పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇతర పోలీసు అధికారులు మరియు విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 18 :**

రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న కానుక "దివ్యాంగ శక్తి" (40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు రాష్ట్రమంతటా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గుంటూరు బస్ స్టాండ్ నందు ప్రారంభించిన సందర్భంగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ నందు నిర్వహించిన "దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆర్డీవో మురలీకృష్ణ, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, పిడుగురాళ్ల తహసిల్దార్ మధుబాబు, పిడుగురాళ్ల పట్టణం మున్సిపల్ కమీషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, గురజాల టౌన్ మున్సిపల్ కమిషనర్ వై వి ఎల్ శివన్నారాయణ మరియు గురజాల నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలసి ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపో నుండి కొండమోడు వరకు, తిరిగి కొండమోడు నుండి ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపో వరకు యరపతినేని శ్రీనివాసరావు, అధికారులు, దివ్యాంగులు ప్రయాణం చేశారు.

# జయరామి రెడ్డిని పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మండలం మాజీ మండల అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డికి కళ్లకు శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా బీరం జయరామి రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అట్లూరు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డియ్య, బద్వేలు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, ప్రహ్లాదు రెడ్డి, బాలి రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, కొంకుల వెంకట రమణ, గోపి రెడ్డి, రఘురామి రెడ్డి, రామకృష్ణ రెడ్డి కమలకూరు, నవీన్ కుమార్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను తీర్చాలని కమిషనర్ కి వినతి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణములో మరి ముఖ్యంగా 19వార్డులో గత వారం రోజులుగా తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొన్నదని అధికారులను సంప్రదిస్తే కరెంట్ సమస్య,లీకేజీల సమస్య వల్ల ఆలస్యం జరుగుతుందని చెబుతున్నారని వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి మంచినీరు సక్రమంగా అందించాలని 19వార్డు కౌన్సిలర్ మురళీ సాగర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది,రంజాన్ పండుగలు ఒకేసారి రావడం జరుగుతుంది అని ఇటువంటి సమయములో మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగ శక్తి" ఆత్మగౌరవ జీవన బలం

**రాయచోటి, మార్చి 18: (ఉదయం ప్రతినిధి)**



దివ్యాంగ శక్తి పథకం దివ్యాంగుల పాలిట ఆత్మగౌరవ జీవనానికి తొలి అడుగని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రాయచోటిలో మంత్రి దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రదివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం -- ఆత్మగౌరవ జీవనానికి బలమైన అడుగు.సంక్షేమానికి సరికొత్త రూపం... ప్రతి దివ్యాంగుడికి స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు. ఆర్టీసీ బస్టాండ్ నందు జరిగిన సమాన అవకాశాలతో ముందుకు సాగే సమాజం నిర్మాణం "దివ్యాంగ శక్తి" నమ్మకానికి, స్వావలంబనకు, గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నందలి దివ్యాంగ సోదర,సోదరీమణులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు,సంబంధిత అధికారులు,బూత్,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ,గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారఅన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలంలో టిడిపి అభిమాని రెడ్డి శేఖర్ నూతనంగా నిర్మించిన మిస్టర్ చాయ్ టీ స్టాల్ ఒ కాఫీ రెస్టారెంట్ ను రాష్ట్ర రవాణా, యువజన ఒ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానికి అభినందనలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెంది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, వినోద్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి గారి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రి గారిని సత్కరించినారు.దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# వనపర్తి పోలీసు క్రికెట్ జట్టుకు జెర్సీలను అందజేసిన జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి, ఐపీఎస్.

ఉదయం న్యూస్ వనపర్తి



పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ అహ్మద్ ప్రోత్సాహంజెర్సీలతో పోలీస్ జట్టుకు నూతన ఉత్సాహం.సమాజం నుండి పోలీసులకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనం.పోలీసులు కేవలం విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి నివాసి, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, పవర్ గ్రిడ్ రిటైర్డ్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మేనేజర్ అహ్మద్ బిన్ మహమ్మద్ సహకారంతో వనపర్తి జిల్లా పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసిన జెర్సీలు, క్యాప్‌లు (క్రికెట్ జట్టు డ్రస్ కోడ్)ను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ చేతుల మీదుగా పోలీసు క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు.వనపర్తి జిల్లావనపర్తి పోలీసు క్రికెట్ జట్టుకు జెర్సీలను అందజేసిన జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి, ఐపీఎస్.,పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ అహ్మద్ ప్రోత్సాహం. జెర్సీలతో పోలీస్ జట్టుకు నూతన ఉత్సాహంసమాజం నుండి పోలీసులకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనం.పోలీసులు కేవలం విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. అన్నారు. బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి నివాసి, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, పవర్ గ్రిడ్ రిటైర్డ్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మేనేజర్ అహ్మద్ బిన్ మహమ్మద్ సహకారంతో వనపర్తి జిల్లా పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసిన జెర్సీలు, క్యాప్‌లు (క్రికెట్ జట్టు డ్రస్ కోడ్)ను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ చేతుల మీదుగా పోలీసు క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, విధుల్లో మరింత సమర్థతకు దోహదపడతాయని పోలీసు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన అహ్మద్ బిన్ మహమ్మద్ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. స్పాన్సర్ చేసిన జెర్సీలు, క్యాప్‌లతో పోలీస్ క్రికెట్ జట్టు మరింత ఉత్సాహంతో ప్రతిభ చూపుతారని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి సీఐ, రత్నం, సిసిఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఉదయం న్యూస్ / నంద్యాల జిల్లా ప్రతినిధి / మార్చి 18 :



దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఫరూక్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు . ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని . ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేని మార్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య స్థానిక క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘ రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త పాండేశ్వర్ రెడ్డి .

ఉదయం న్యూస్ వనపర్తి.



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నానక్ రామ్ గూడాలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అదేరోజు మంగళవారం హాస్పిటల్ వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బుధవారం పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన పాండేశ్వర్ రెడ్డి అంత్యక్రియలల్లో పాల్గొన్నారు.పాండేశ్వర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఖననం చేసే వరకు అక్కడే ఉన్నామీూ.మట్టి వేసి శ్రద్ధాంజలి ఘటించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పండేశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కార్యక్రమంలో పెబ్బేరు వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# రైతన్న మీకోసం కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి



ఈ రోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు గారు, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్ గారు, మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతును స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నీటి భద్రతా, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ధరతో పంట కొనుగోలు వంటి అయిదు ప్రధాన అంశాలలో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుంది. రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకుని వాటిని ఆచరించి తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే అవకాశం కల్పించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల సలహాలు, సూచనలు పాటిస్తూ డ్రోన్ టెక్నాలజీ, ఎ. పి. ఎ. ఐ. ఎం.ఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా రైతులకు ఆధునిక పంట సాగు పద్ధతులు, కొనుగోలు సమాచారం, మార్కెట్ ధరలు వంటి అంశాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని ఫలితంగా రైతు కేవలం ఉత్పత్తిదారుడిగా కాకుండా విలువను సృష్టించే భాగస్వామిగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ లు మంజుల, రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## నోవి పాఠశాల యందు ముందస్తు ఉగాది,రంజాన్ పండుగ వేడుకలు

అన్ని మతాలు ఒక్కటే అని చాటి చెప్పిన చిన్నారులు.



తుగ్గలి:ఉదయం న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి లో గల నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం రోజున ముందస్తు ఉగాది,రంజాన్ వేడుకలను విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ తెలుగుదనం ఉట్టిపడేలా చక్కటి వస్త్రధారణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో బ్రాహ్మణులు, ముస్లింలు ఒకరికొకరు ఉగాది,రంజాన్ పండుగల శుభాకాంక్షలు చెప్పుకునే సన్నివేశాన్ని విద్యార్థులు చక్కగా ప్రదర్శించి అలరించారు.అనంతరం కరస్పాండెంట్ తిప్పయ్య మాట్లాడుతూ అందరికీ ముందస్తుగా ఉగాది,రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తూ మన భారతదేశంలో అన్ని మతాలు ఒక్కటే అని,అందరూ కలిసిమెలిసి సమాజంలో జీవించాలని ఆయన తెలియజేశారు.ఒకరికొకరు సహాయ సహకారాలను అందించుకుంటూ సోదరభావంతో విద్యార్థులందరూ జీవితాన్ని కొనసాగించాలని ఆయన తెలియజేశారు.అనంతరం ఉగాది పచ్చడి ను,ఖీర్ ను ఒకరికి ఒకరు పంచుకున్నారు.

## మరమత్తు చేపట్టిన టిడిపి యువ నాయకుడు పెద్దహ్యాట మల్లి

చేతిపంపుకు మరమ్మత్తులు



హోళగుంద ఉదయం న్యూస్ మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో స్థానిక సుంకులమ్మ దేవి ఆలయం ప్రక్కన ఉన్న చేతిపంపు గత ఐదు నెలలుగా చెడిపోయి మరమ్మత్తుకు నోచుకోకుండా నిరుపయోగంగా ఉండేది. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు వేసవికాలంలో నీటి ఎద్దడితోపాటు ఈ నెల 24,25 తేదీలలో గ్రామంలో దేవర ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ టిడిపి యువ నాయకుడు మల్లి చేతిపంపుకు మరమ్మత్తులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 నెలలుగా చేతిపంపు మరమ్మతుకు నోచుకోక నిరుపయోగంగా ఉండడంతో, త్వరలో గ్రామ దేవర ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఉత్సవాలకు వచ్చే వేలాదిమంది భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు చేతి పంపుకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హనుమంతప్ప,తరుణ్, తిరుపతి,మల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్పివి టికా బాలిక భవిష్యత్తుకు భరోసా

మద్దికేర:ఉదయం న్యూస్:



హెచ్పివి టికా బాలిక భవిష్యత్తుకు భరోసా అని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణిలు తెలిపారు.హెచ్పివి టీకాలు వేసుకొని ప్రమాదకర గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున వైద్యాధికారులు మాట్లాడుతూ 1/3/ 2011 నుండి 28 /2 /2012 వరకు జన్మించిన బాలికలకు హెచ్పీవీ టీకాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేస్తున్నట్లు ఈ టీకాల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, భవిష్యత్తులో వచ్చే భయంకరమైన క్యాన్సర్ వ్యాధిని సమర్థవంతంగా నిరోధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా , ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ , సూర్యనారాయణ,మలేరియా అసిస్టెంట్ విజయకుమార్ ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరాభవనామ ఉగాది !




కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు.

## యువత కోసం"యువ మండల్ వికాస్ అభియాన్"




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్

మార్చి 18 : గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ రాజన్న సిరిసిల్ల, శ్రీకృష్ణ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమాన్ని 5 రోజులలో 50 గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో యువజన నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా డివైఓ వెంకట రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు. ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన. సంఘాలను ఏర్పాటు చేసి, వారిని 'మై భారత్ కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ అక్కెం నాగరాజు,అనంతారం గ్రామ సర్పంచ్ ఒల్లాల రజిత వెంకటేష్ ఉపసర్పంచ్ కదం జయంత్, వార్డ్ సభ్యులు అక్కెం ఉపేందర్ , మల్యాల రాజశేఖర్, బట్టి క్రాంతి, శిలాపురం రమేష్, యువజన సంఘం సభ్యులు , బొల్లం శ్రీకాంత్, బండారి వెంకటేష్, గోనెపెల్లి వెంకటేష్, ఒల్లల కృష్ణకుమార్, కదం రాజు,ధరవేణి నాగరాజు ఒల్లాల మధు, చల్ల అంజి, అక్కెం హరికృష్ణ,చొప్పరి అభిరామ్, ఒల్లాల శ్రీనివాస్,మల్యాల పర్శురాములు,అరవింద్, వినయ్, స్వామి కిరణ్, అభిషేక్,సురేష్ రాజు సమీర్, రమేష్, వంశీ, తది తరులు పాల్గొన్నారు



# అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్

**క్యూర్ పరిధిలో మొదటి విడత**
**ఇందిరమ్మ ఇళ్లు నివాసంలో లేని**
**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు**
**నోటీసులు ఏప్రిల్ 30వరకు గడువు**
**అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం**
**క్యూర్ పరిధిలో హౌసింగ్ పై**
**మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష**



హైదరాబాద్: హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷-దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్ధిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు.ద

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷-దదె ప్రాతిప దకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు.

# మీతో కలిసి రాలేం

దుబాయ్, బీరుట్: అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన సంక్షోభం, తద్వారా ఆర్థిక సంక్షోభం భయాలు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో బలప్రయోగం ద్వారా హర్మూజ్ జల సంధిని తెరిపించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అక్కడికి యుద్ధ నౌకలను పంపేందుకు మిత్ర దేశాలతోపాటు చైనా ససేమిరా అన్నాయి. ఆ యుద్ధంతో నాటోకు సంబంధం లేదని ఐరోపా దేశాలు తెగేసిచెప్పాయి. మరోవైపు ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను కొనసాగించాయి. ఇరాన్ డ్రోన్ దాడితో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తెరిచిన కొద్ది గంటల్లోనే మూసివేయాల్సి వచ్చింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ దాడులను కొనసాగించింది. పశ్చిమాసియాలో సైనిక చర్యను వెంటనే నిలిపేయాలని అమెరికా, ఇజ్రాయెల్‌ను చైనా కోరింది. హర్మూజ్‌ను తెరిపించడానికి చైనా సహా పలు దేశాలు యుద్ధ నౌకలను పంపాలని ట్రంప్ కోరిన నేపథ్యంలో ఆ దేశంస్పందించింది. అన్నివైపుల నుంచీ దాడులను వెంటనే ఆపాలని చైనా సూచించింది.



**హర్మూజ్ ప్రాంతానికి యుద్ధ నౌకలను పంపలేం**
**ట్రంప్‌నకు షాకిచ్చిన మిత్ర దేశాలు**
**ఆ యుద్ధంతో నాటోకు సంబంధం లేదన్న జర్మనీ**
**బ్రిటన్, జపాన్‌దీ అదే వైఖరి**
**పర్షియన్ గల్ఫ్‌లో రవాణాపై ఇరాన్ పట్టుతో ఆందోళన తీవ్రం**
**టెహ్రాన్, బీరుట్‌లపై బాంబుల వర్షం**
**దుబాయ్ విమానాశ్రయంపై దాడి**
**తెరిచిన వెంటనే మూసివేత**

హర్మూజ్‌ను తెరిపించడానికి ఆచరణీయ ప్రణాళికను తాము కోరుకుంటున్నామని బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్ తెలిపారు. యుద్ధాన్ని మరింత విస్తరించబోమని స్పష్టంచేశారు. దీనిపై అమెరికా, గల్ఫ్, ఐరోపా దేశాలతో చర్చిస్తున్నామన్నారు. దీనిని బట్టి హర్మూజ్‌కు యుద్ధ నౌకలను పంపే ఉద్దేశం ఆయనకు లేనట్లు కనిపిస్తోంది.

జపాన్ ప్రధాని సనాయీ తకాయిచి పార్లమెంటు వేదికగా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పశ్చిమాసియా సముద్ర జలాల మీదుగా రాకపోకలు సాగించే ఆయిల్ ట్యాంకర్లు, నౌకలకు భద్రత కల్పించేందుకు నౌకాదళాన్ని పంపే ఆలోచనేదీ లేదని ఆమె వెల్లడించారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

**తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం**
**అమరజీవి పొట్టి శ్రీరాములు**
**నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్**

అమరావతి: తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం**
**నివాళి అర్పించిన మంత్రి లోకేశ్**

అమరావతి: అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు.

# కుటుంబం మొత్తానికి ఒకే ఖాతా..




కుటుంబ సభ్యుల్లో ఎంత మంది ఉంటే దాదాపు అన్ని బ్యాంక్ అకౌంట్లు ఉంటాయి. దీంతో మినిమమ్ బ్యాలెన్స్, ఛార్జీలు, నిర్వహణ వంటి అంశాల్లో ఇబ్బందులు వస్తుంటాయి. వాటన్నింటికి పరిష్కారం చూపేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకొచ్చింది. దీంతో 9 రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త రంగ సేవింగ్స్, కరెంట్ అకౌంట్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. బీఓబీ పరివార్ అకౌంట్ పేరుతో కొత్త సేవలు తెచ్చింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బీఓబీ కే సంగ్ త్యోహార్ కి ఉమాంగ్ ఫెస్టివల్ క్యాంపెయిన్‌లో భాగంగా ద మై ఫ్యామిలీ మై బ్యాంక్ సెగ్మెంట్ సేవలు తీసుకొచ్చింది. దీని ద్వారా కుటుంబంలోని సభ్యులందరి ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పలు బెనిఫిట్స్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎవరి ఖాతాను వారు నిర్వహించుకుంటారు. కానీ, ఖాతాల్లో కనీస త్రైమాసిక బ్యాలెన్స్ అనేది గ్రూప్ లేదా కుటుంబం పరంగా లెక్కించనుంది బీఓబీ. దీంతో ఒక్కో ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు. ఈ అంశంపై బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ లయబిలిటీస్, ఎన్ఆర్ఐ బిజినెస్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర సింగ్ నేగి పలు విషయాలు వెల్లడించారు. 'ఒకే కుటుంబంలోని సభ్యుల ఖాతాలు లేదా అనుబంధ కంపెనీల ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మా కస్టమర్లకు చాలా బెనిఫిట్స్ లభించనున్నాయి. బీఓబీ పరివార్ అకౌంట్ సెగ్మెంట్‌లో కుటుంబ సభ్యులందరు ఫ్యామిలీ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ తో లాభపడతారు. దీంతో ప్రతి ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం ఉండదు. 115 ఏళ్ల బ్యాంక్ చరిత్రలో చూసుకుంటే ఒకే కుటుంబంలోని సభ్యులకు సేవందిస్తున్నాం. అర్హతలు ఇవే.. బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకోవాలంటే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా గరిష్ఠంగా 6 మంది తీసుకోవచ్చు. అందులో జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లలు, అత్తామామలు, మరదళ్లు, బావమర్దులు వంటి వారిని చేర్చుకోవచ్చు. అలాగే బీఓబీ పరివార్ కరెంట్ అకౌంట్ సెగ్మెంట్‌లో ప్రొప్రైయిటర్ షిప్, పార్ట్నర్ షిప్, ఎల్ఎల్‌పీ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు వంటి వాటికి అర్హత ఉంటుంది. అవన్ని ఒక గ్రూప్ కంపెనీ లేదా సిస్టర్ కంపెనీగా ఉండాలి. ఇందులో మూడు రకాల అకౌంట్స్ ఉంటాయి. డైమండ్, గోల్డ్, సిల్వర్ ఖాతాలు ఉంటాయి. ఆయా ఖాతాలను బట్టి మినిమమ్ బ్యాలెన్స్ ఉంటుంది.సేవింగ్స్ అకౌంట్.. డైమండ్ ఖాతాకు రూ.5 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.2 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.50 వేలు ఆపైన ఉండాలి. కరెంట్ అకౌంట్ డైమండ్ ఖాతాకు రూ.10 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.5 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.2 లక్షలు ఉండాలి.

# టిక్కెట్ రేట్లపై పవన్ కామెంట్స్

## 18శాతం ప్రభుత్వానికే పోతుంది



ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, పవన్ కళ్యాణ్ టికెట్ రేట్ల పెంపుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'సినిమాని తెలుగు ప్రేక్షకుల నుంచి గానీ, భారతదేశం నుంచి గానీ దూరం చేయలేము. ఎంటర్‌టైనెంట్ ఈజ్ ద సోల్ ఆఫ్ దిస్ నేషన్. అది మన సంస్కృతులకు మూలం. అందుకని ఈ సినిమాని మన జీవితాల్లో నుంచి తీసేయలేము. అలాగే, నాకు ఎప్పుడూ ఏ హీరో విజయం మీద ఇన్సెక్యూరిటీ ఉండదు. అందరూ బాగుండాలని కోరుకుంటాను.సినిమా ఈజ్ నాట్ ఏ కంపల్సరీ. ఏమన్నా గన్ పాయింట్‌లో పెట్టి మీరు చూడాలి అనుకోము కదా. మనకు ఛాయిస్ ఉంది, ఈ రోజున అమెజాన్ కావచ్చు, మల్టిపుల్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్స్ ఉన్నాయి. ఫస్ట్ డే వెళ్లి చూడాలనుకోవడంలో, వీళ్లు ఇంత ఖర్చు పెట్టి ఉంటారు కాబట్టి అడుగుతుంటారు. నా సినిమాలకి నేను ఇంకా తక్కువ రేట్లు ఇచ్చుకున్నాను, కానీ మిగతా హీరోల సినిమాలకి నేను ఎక్కువ రేట్లు ఇప్పించాను. టికెట్ రేట్లు పెంచమని నా దగ్గరికి వస్తారు. అసలు నాకు సంబంధం లేదు. నేను ఏదైనా ఉంటే ఒకటే అడుగుతాను.. ఆంధ్రప్రదేశ్‌కి ఏదైనా సినిమాలు వచ్చి మిగతా హీరోలు, నిర్మాతలు వచ్చినప్పుడు నేను ఒకటే అడుగుతాను: 'మీరు ఎవ్వరినీ దేహి అనకండి'. దయచేసి మీరు దేహి అనద్దు. మీరు ఎంత కష్టపడి తీస్తారో నాకు తెలుసు. పైగా మీరు పెంచిన ప్రతి రూపాయిలో 18శాతం జీఎస్టీకి వెళ్తది. వదిలేస్తే ఎవరో బ్లాక్‌లో టికెట్లు అమ్ముకొని మళ్ళీ అది క్యాష్‌గా వెళ్ళిపోద్ది. అది గవర్నమెంట్‌కి రెవెన్యూ కాదు, ఎవరికీ కాదు. దీన్ని బేస్ చేసుకొని.. నేను ఆంధ్రప్రదేశ్‌కి, ప్రత్యేకించి అది ఎన్డీఏ ప్రభుత్వం కాబట్టి నేను మనస్ఫూర్తిగా, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ హీరో.. అది 'పుష్ప' కావచ్చు, లేదంటే మన జూనియర్ ఎన్టీఆర్ గారు కావచ్చు, మహేష్ గారిది కావచ్చు (మహేష్ గారి సినిమా రిలీజ్ అయిందో లేదో తెలియదు కానీ నాకు ఈ మధ్య కాలంలో), ఏ సినిమా వచ్చినా గానీ, ఇంక్లూడింగ్ 'కల్కి' ప్రభాస్ గారు కావచ్చు, ఇంక్లూడింగ్ మన 'కాంతార' కూడా. కర్ణాటకలో తెలుగు సినిమా పోస్టర్లు కూడా పడకూడదు అని అన్నా గానీ, నేను 'కాంతార'కి ఆ వివక్ష చూపించలేదు.




# ఉస్తాద్‌లో..తొలిప్రేమనాటి పాట రీమిక్స్



పవన్ కల్యాణ్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీ తొలిప్రేమ. ఈ సినిమాలోని ప్రతీ సీన్ కూడా మూవీ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పాటలైతే సూపర్ హిట్ ఆల్బమ్స్‌లో ఒకటిగా నిలిచిపోతాయి. ఇప్పటికీ మ్యూజిక్ లవర్స్ ఈ సాంగ్స్‌ను చాలా ఫ్రెష్‌గా తెగ ఎంజాయ్ చేస్తుంటారు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిసిందే. ఉస్తాద్ భగత్ సింగ్‌లో మళ్లీ తొలి ప్రేమలోని ఈ మనసే సాంగ్‌ను రీక్రియేట్ చేసినట్టు పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్ అప్‌డేట్ అందించాడు. ఈ సాంగ్ పవన్ కల్యాణ్, శ్రీలీలపై ఉండబోతుండగా.. అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తుంది ఉస్తాద్ భగత్ సింగ్‌గా మాస్ అప్పీల్‌లో కనిపించబోయే పవన్ కల్యాణ్.. మరోసారి తొలిప్రేమలో లవర్‌బాయ్‌లా ఎలా కనిపిస్తాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు అభిమానులు. ఇక రీక్రియేట్ చేయబోతున్న పాటలో శ్రీలీల తొలిప్రేమ హీరోయిన్ కీర్తిరెడ్డిని మరిచిపోయేలా చేస్తుందో లేదో చూడాలి.టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. పార్థీబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు.




## అట్టహాసంగా ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

# ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక్ మేనరిజమ్స్‌తో పాటు 'గబ్బర్ సింగ్', 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన స్టైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షర్ట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఈ వేడుకలో తనదైన సింప్లిసిటీతో అభిమానుల మనసు గెలుచుకున్నారు. భారీ అంచనాలు ఉన్న సినిమా కార్యక్రమం అయినప్పటికీ, ఆయన చాలా సాధారణంగా వైట్ కుర్తా ధరించి ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా అభిమానులపై ఆయన చూపించే ఆత్మీయత మరోసారి అందరినీ ఆకట్టుకుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

















# ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది.ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌లు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

ఆస్కార్లు పండించిన మూవీఏకంగా ఆరు ఆస్కార్లు ప్రదానం కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్వెన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది.






# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.